హైదరాబాద్ వార్త



# స్పీడందుకున్న స్టీల్ బ్రిడ్జి

➢ జులై ఆఖరుకు ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతుందని అంచనా

➢ మొదట నత్తనడకతో ప్రారంభం అయిన పనులు.. ఆఖరులో వేగవంతం

ఆదినుండి అవరోధాలు ఎదురైనా..?

**350 కోట్ల** వ్యయంతో మొదటి దశలో ఇందిరాపార్కు నుండి వీఎస్టీ వరకు **2.6** కి.మీ. పొడవుతో, నాలుగు లైన్ల వెడల్పుతో ప్రణాళికా బద్ధంగా చేపట్టిన స్టీల్ బ్రిడ్జ్ పనులను **2020** జులై **11**న మంత్రి కేటీఆర్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిలు ప్రారంభించారు. ప్రారంభం అయిన స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణానికి మొదటి నుండి ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయనేది వాస్తవం. ఒకవైపు తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని స్థానిక వ్యాపారుల ఆందోళనలు, మరోవైపు హైటెన్షన్ వైర్లు, ట్రాఫిక్, మంచినీటి, డ్రైనేజి పైప్‌లైన్‌లు నిర్మాణానికి ఇబ్బంది కలిగించినప్పటికీ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవరోధాలను అధిగమించి, ప్రారంభోత్స వానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



అశోక్‌నగర్ వద్ద పూర్తయిన బ్రిడ్జ్,



ఇందిరాపార్కు వద్ద వాహనాలు బ్రిడ్జ్‌పైకి ఎక్కేందుకు

ధర్నాచౌక్, జూన్ 27, ప్రభాతవార్త: ఇందిరాపార్కు నుండి వీఎస్టీ వరకు నిర్మించ తలపెట్టిన స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ఎట్టకేలకు స్పీడందుకున్నాయి. 2022 డిసెంబర్ నాటికి పూర్తికావల్సిన ఈ బ్రిడ్జ్ నిర్మాణ పనులు మొదటలో నత్తనడకన కొనసాగినప్పటికీ, మార్చి లో కేటీఆర్ ఆకస్మికంగా తనిఖీచేసి, ఆలస్యంగా కొనసాగుతున్న నిర్మాణ పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయాలని, జూన్ నాటికి ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో ఆర్‌టీసీ క్రాస్ రోడ్సు నుండి ఇందిరాపార్కువైపు వెళ్లే రహదారిని మూసివేసి రాత్రింబవళ్లు పనిచేస్తూ ఉన్నారు. రోడ్డు డైవర్షన్స్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి రావటంతో, ఇంకా ఎంత కాలం పడుతుందంటూ అసహనం వ్యక్తం చేస్తూ ఉన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, రవిచారిలు సైతం మధ్య మధ్యలో పనులను పర్యవేక్షిస్తూ, వేగవంతం పనులు పూర్తి అయ్యేందుకు కృషి చేస్తున్నారు.

**జులై నెలాఖరుకి ప్రారంభోత్సవానికి సిద్ధం: ఎమ్మెల్యే ముఠా గోపాల్**

ఇందిరాపార్కు చౌరస్తా నుండి వీఎస్టీ వరకు చేపట్టిన స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం జులై నెలాఖరుకు పూర్తి అయ్యి, ప్రారంభోత్స వానికి సిద్ధం అవుతుంది. పనులు చాలా వేగవంతం చేస్తున్నప్పటికీ ఆర్టీసి క్రాస్‌రోడ్సు వద్ద రైల్వేశాఖ అధికారులు కేవలం రాత్రి ఒంటి గంట నుండి ఐదు గంటల వరకు మాత్రమే సమయం ఇస్తూ ఉండటంతో ఆ సమయం లోనే పనులు చేయవలసి వస్తోంది. మొదటి నుండి ఎదురైన టెక్నికల్ సమస్యల వల్ల నిర్మాణం కాస్త ఆలస్యం అయింది. మొత్తం మీద అవరోధాలన్నింటినీ అధికమించి, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అందరి సమన్వయంతో పనులు పూర్తి అవుతున్నాయి. స్థానిక ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, అశోక్‌నగర్ నుండి ఆర్‌టీసీ క్రాస్‌రోడ్సు వరకు ఐదు యూటర్న్‌లు, నాలుగు చోట్ల పాదచారులు రోడ్డు క్రాస్‌చేసేందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేస్తున్నాము.

**జూన్‌కూడా దాటిపోతోంది: గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్:**

మొదటి నుండి నిదానంగా కొనసాగుతున్న స్టీల్ బ్రిడ్జ్ పనులు పూర్తి అవటానికి మరో రెండు నెలల సమయం పట్టవచ్చు. మంత్రి కేటీఆర్ గతంలో ఆకస్మికంగా పర్యటించి, జూన్ మొదటి వారంలో విదేశీ పర్యటన పూర్తి చేసుకుని, ఎయిర్‌పోర్ట్ నుండి సరాసరి స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభోత్స వానికి వస్తాను, అప్పటి లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి విదేశీ పర్యటన పూర్తి అయింది, జూన్ దాటిపోతోంది కానీ స్టీల్ బ్రిడ్జ్ పనులు మాత్రం పూర్తి కాలేదు. బ్రిడ్జ్ నిర్మాణం ఆలస్యం అవటంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు, పనులను పర్యవేక్షిస్తూ, మొదటి నుండి మేము అధికారులకు చెబుతూ ఉన్నాము వేగవంతం పూర్తి చేయమని. ఏది ఏమైనా ఇప్పటికైనా పనులలో వేగం పెంచి, త్వరలో ప్రారంభోత్స వానికి సిద్ధం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది.

## రిటైర్డ్ ఐటీ కమిషనర్ ఇంట్లో భారీ చోరీ

**ఆలస్యంగా వెలుగులోకి**

**నిందితుడిని అదుపులోకి తీసుకున్నప్పటికీ వివరాలు గోప్యం**

**నగర శివార్లలోని ఒక ఎస్సై పాత్ర కూడా ఉందని అనుమానం**

**త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామంటున్న ముషీరాబాద్ పోలీసులు**

ధర్నాచౌక్, జూన్ 27, ప్రభాతవార్త: ఆదాయపన్ను శాఖలో కమీషనర్‌గా పనిచేసి, పదవీ విరమణ పొందిన ఐఆర్ఎస్ అధికారి శామ్యూల్ ఇంటిలో జరిగిన భారీ చోరీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ముషీరాబాద్ సీఐ జహంగీర్‌యాదవ్, ఇతర స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ లో నివాసం ఉంటున్న శామ్యూల్ వద్దకు సురేందర్ అనే వ్యక్తి భూ కొనుగోలు నిమిత్తం వచ్చాడు. ఇంట్లో శామ్యూల్ ఒంటరిగా నివసిస్తున్నాడని, ఎవరూ లేరని గుర్తించిన సురేందర్ ఆయనకు నమ్మకంగా దగ్గరయ్యాడు. ఈ క్రమంలో గత నెల 30 వతేదీన సురేందర్ శ్యామ్యూల్ ఇంటికి వచ్చి ఒరిజినల్ డాక్యుమెంట్స్ చూపించాలని కోరాడు. ఒరిజినల్ డాక్యుమెంట్స్ కోసం శామ్యూల్ లోపలకి వెళ్లి బీరువా తీసి తీసుకురావటంతో, అప్పటికే మత్తు మందు కలిపి ఉంచిన టిఫెన్, కొబ్బరి నీళ్లు తాగించాడు. శామ్యూల్ అపస్మారకస్థితిలోకి వెళ్లటంతో బీరువాలో ఉన్న ఐదు లక్షల నగదు, 30 తులాల బంగారం, 970 గ్రాముల వెండి వస్తువులు, వివిధ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను తీసుకుని సురేందర్ అక్కడనుండి వెళ్లిపోయాడు. శామ్యూల్‌కు ఆయన సోదరి ఫోన్ చేస్తే స్పందన లేకపోవటంతో 31వ తేదీ శామ్యూల్ ఇంటికి వచ్చింది. అప్పటికీ ఆపస్మారక స్థితిలో ఉన్న శామ్యూల్‌ను ఆమె ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఆస్పత్రి నుండి ఇంటికి వచ్చిన శామ్యూల్ తన ఇంట్లో జరిగిన చోరీని గుర్తించి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. 20 సంవత్సరాలు ఫార్మా రంగంలో పనిచేసిన సురేందర్‌కు మత్తు మందులపై పట్టు ఉందని, గతంలో కూడా రాజమండ్రి వెళ్లినప్పుడు కూడా తనకు మత్తు మందు ఇచ్చి 60 వేలు తస్కరించాడని శామ్యూల్ ఫిర్యాదులో పేర్కొన్నారు. శామ్యూల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 18వ తేదీన సురేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నగర శివార్లలో పనిచేసే ఒక ఎస్సై పథకం ప్రకారమే తాను ఈ పనిచేసినట్లు సురేందర్ వెల్లడించాడని, దీనిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. నిందితుడిని అదుపులోకి తీసుకున్నప్పటికీ వివరాలు గోప్యంగా ఉంచటంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై స్పందించిన సీఐ జహంగీర్‌యాదవ్ నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందని, ఒకటి రెండు రోజులలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న ఊరేగింపు కమిటీ

## బల్కంపేట ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ

చాంద్రాయణగుట్ట, జూన్ 27 ప్రభాతవార్త : ఆషాడమాస బోనాల ఉత్సవాలను పురష్కరించుకొని శ్రీ భాగ్యనగర్ బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో సప్త మాతృకలకు సప్త బంగారు బోనాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ బోనం బల్కంపేట ఎల్లమ్మ తల్లికి బంగారు బోనం, ఒడి బియ్యం సమర్పించారు. గౌలిపురా శ్రీ మహంకాళి భరతమాత ఆలయంలో ఊరేగింపు కమిటీ అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జోగిని నిషాక్రాంతితో కలిసి డప్పుదరువులతో ఊరేగింపుగా వెళ్ళి ఎల్లమ్మ అమ్మవారికి బోనం, ఒడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఊరేగింపు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**సింహవాహిణి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ**



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం 75వ బోనాల వజ్రోత్స వాలను పురష్కరించుకొని మంగళవారం లాల్ దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం కమిటీ అధ్యక్షులు రామ్‌దేవ్ అగర్వాల్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజారత్నం, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

**బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న 5వేల మంది శివసొత్తులు**

**సంజీవరెడ్డి నగర్..** బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మౌఖిక ఆదేశానుసారం దాదాపు 5వేల మంది శివసొత్తులకు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగింది. మంగళవారం శివశక్తుల సంఘం సభ్యులు జోగిని శ్యామల వారి బృందం వారు దేవస్థానానికి వచ్చి శ్రీ ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి, సహాయ కమీషనర్ ఎస్.అన్నపూర్ణ, చైర్మన్ సాయిబాబగౌడ్, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించారు.

## నిరవధిక సమ్మెకు వెనుకాడబోము

**కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**



చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు

సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి మంచినీరు అందించే మిషన్ భగీరథలో ప్రాజెక్టులో పనిచేస్తున్న 16 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఐఎఫ్‌టియు నేత కె.సూర్యం డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతారని, అవసరమైతే నిరవధికంగా సమ్మె నిర్వహిస్తారని హెచ్చరించారు. మంగళవారం వందలాది మంది కార్మికులు ఎర్రమంజిలిలోని ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్నప్పుడు కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలే ప్రాజెక్టు పూర్తియిన తరువాత కూడా చెల్లించడం అన్యాయమన్నారు. ఈ కార్మికులలో టెక్నికల్ కోర్సులు పూర్తి చేసిన వారు కూడా వందలాది మంది ఉన్నారని, కాంట్రాక్ట్ సంస్థలు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా వారి శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని ఆనేక సార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని ఇప్పటికైన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పిఎఫ్, బోనస్ చెల్లించాలని, సెలవులు, జాతీయ సెలవులు, ఆర్థిక సెలవులు కార్మికులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు ఉన్నాతాధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ ధర్నాలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు రాంమోహన్, బోడ్డుపల్లి కీషన్, మహేష్, కుమార్, రఘు, ఐఎఫ్‌టియు నాయకులు కిరణ్, భుట్టో, సత్యనారాయణ, చంద్రశేఖర్, రాజప్ప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య



మంచానికి ఉరి వేసుకున్న రంజిత్‌కుమార్ మృతదేహం, రంజిత్‌కుమార్ (ఫైల్ ఫోటో)

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 27 ప్రభాతవార్త : ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి మంచానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం, జె.కేసారం గ్రామానికి చెందిన పందుల శ్రీధర్ కుమారుడు పందుల రంజిత్‌కుమార్ (13) సోమవారం మధ్యాహ్నం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, బాటసింగారం గ్రామంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులు 8వ తరగతిలో చేర్పించి వెళ్లారు. కాగా మంగళవారం ఉదయం రంజిత్‌కుమార్ తోటి విద్యార్థులతో ఉదయం నిద్ర లేచి యోగా, ప్రార్థనలో పాల్గొని టిఫిన్ చేయడానికి క్యాంటీన్‌కు వెళ్లే క్రమంలో రంజిత్‌కుమార్ తన గదివైపు వెళుతుండగా అక్కడ ఉన్నవారు ఎక్కడికి వెళుతున్నారని అడగగా ప్లేట్ తెచ్చుకోవడానికి వెళుతున్నానని చెప్పి హాస్టల్ గదిలోని మంచానికి తన టవల్‌తో ఉరి వేసుకున్నాడు. తోటి విద్యార్థులు టిఫిన్ చేసి గదిలోకి వెళ్లడంతో రంజిత్‌కుమార్ ఉరి వేసుకుని కనిపించాడు. విద్యార్థులు వార్డెన్‌కు సమాచారం అందించగా వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానంతో భార్యను హత్యచేసిన భర్త



సుల్తాన్ నగర్‌లో భర్త చేతిలో హత్యకు గురైన ఫాతిమా (పాత చిత్రం)

యూసుఫ్‌గూడ, జూన్ 27, ప్రభాతవార్త : అనుమానం పెనుభూతం అని పెద్దలు ఊరికే అనలేదు. భార్య లేదా భర్తలో అను మానం మొదలైతే వారి కాపురం కలహాల కాపు రంగానే మారిపోతుంది. గొడవలు జరిగితే మ మూలే గానీ ఆ అనుమానం ప్రాణాలు తీసేవరకు వెళ్ళే పరిస్థితులు వస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే నగరంలోని బోరబండలో చోటు చేసుకుంది. కడదాకా తోడుండాల్సిన భర్తే ఆమె పాలిట యమపాశంగా మారాడు. అనుమానం అనే రోగంతో రగిలిపోయిన ఆ భర్త కట్టుకున్న భార్య ప్రాణాలను తీసేదాకా విడిచిపెట్టలేదు. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిదిలో ఈ ఘటన చోటు చేసుకుంది. భార్య ఫాతిమా(35)ను భర్త మిరాజ్ ఆలీ అతి దారుణంగా చంపేశాడు. దంపతులు మీరాజ్ ఆలి, ఫాతిమా స్థానికంగా నివాసముంటున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు, గత కొంతకాలంగా ఇరువురి మధ్య కలహాలు వస్తూ ఉన్నాయి. భార్యను అనుమానిస్తున్న మీరాజ్ ఆలీ ఆమెతో ప్రతి రోజు గొడవలు పెట్టుకునేవారు. ఈవిషయమై గత రాత్రి కూడా పలువురి మధ్య గొడవ చోటు చేసుకుంది. ఈక్రమంలో మీరాజ్ ఆలీ భార్య పాతిమా తలపై రాడ్‌తో బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఫాతిమా సంఘటనా స్థలంలోనే మృతిచెందింది. ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. నిందితుడు చికెన్ షాపులో పనిచేస్తున్నాడు. స్థానికుల ద్వారా విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందుతుడు మిరాజ్ ఆలీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి మరణించడం తండ్రి జైలుకు వెళ్ళడంతో వారి ముగ్గురు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు.

## నగరంలో వర్షం

**భారీగా ట్రాఫిక్ జామ్**

హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త : నగరంలోని పలు ప్రాంతాల్లో పలుచోట్ల వర్షం కురిసింది. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మంగళ వారం సాయంత్రం కురిసిన వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నాచారం, బోడుప్పల్, సుచిత్ర, కొంపల్లి, బహుదూర్‌పల్లి, సురారం, జీడిమెట్ల, షాపూర్‌నగర్, చింతల్, గాజులరామరం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షం కారణంగా రోడ్లపై భారీగా నీరు నిలిచిపోయింది. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. దింతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది.

## ఓఆర్ఆర్‌పై ఇక మరింత వేగం

**గంటకు 100కి.మీ నుంచి 120కి.మీ పెంచిన గరిష్ట వేగం**



హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త : ఔటర్ రింగ్‌రోడ్డుపై వాహనాల ప్రయాణ వేగాన్ని పెంచుతున్నట్లు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం గంటకు 100 కి.మీ గరిష్ఠ వేగంతో ప్రయాణించేందుకు అనుమతి ఉందని, దీనిని 120 కి.మీకి పెంచుతున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణికుల భద్రతకు మరికొన్ని చర్యలు తీసుకుంటామన్నారు. భద్రతాపరమైన అంశాలపై పురపాలక శాఖ ఓఆర్ఆర్ అధికారులతో మంత్రి కెటిఆర్ సమీక్ష నిర్వహించిన అనంతరం అర్వింద్‌కుమార్ ఈ ప్రకటన చేశారు. 158కి.మీ ఔటర్ రింగ్ రోడ్‌లో గరిష్ట వేగపరిమితి గంటకు 100 కిలోమీటర్ల గరిష్ట పరిమితి నుంచి గరిష్టంగా 120 కిలోమీటర్లకు పెంచబడింది. ఓఆర్ఆర్ అనేది ఎనిమిది లైన్ల యాక్సెస్ నియంత్రిత ఫ్రీవే. ప్రతి వైపు నాలుగు లేన్‌లు ఉంటాయి. ఇప్పటి వరకు మొదటి, రెండు లేన్‌లో గరిష్ట వేగ పరిమితి గంటకు 100 కి.మీ మూడవ, నాల్గవ లేన్‌లలో గరిష్ట వేగ పరిమితి గంటకు 80 కి.మీ ఉండి. మొదటి, రెండు లేన్లలో ఇప్పుడు వేగ పరిమితి 100 నుండి 120 కిలోమీటర్ల వరకు సవరించారు. కాగా నగరంలో ట్రాఫిక్‌తో విసిగిపోయిన దూరప్రాంతాలకు వెళ్లేవారు ఈ ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కితే చాలు కాస్త దూరం ఎక్కువే అయినా క్షణాల్లో అనుకున్న చోటుకి చేరుకుంటాం అని, హద్దు మీరిన వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణం అవుతుండడం గమనార్హం.

## మహిళా జర్నలిస్టులపై ట్రోలింగ్ అరికట్టాలి

**ప్రొఫెసర్ హారగోపాల్**



హైదరాబాద్, జూన్ 27,ప్రభాతవార్త: మహిళా జర్నలిస్టులపై ట్రోలింగ్‌లను అరికకట్టాలని ప్రస్తుత సమయంలో అందరూ సంఘటితంగా-సమూహాలుగా పోరాటం చేయాల్సి న అవసరం ఉందని పలు ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. సమాజంలో నైతిక విలువలు పూర్తిగా సమాధవున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిజం -ట్రోల్ ముఠాలు అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, హైదరాబాద్ జర్నలిస్టు యూనియన్, తెలంగాణ స్మార్ట్ మీడియా, మీడియం పేపర్, ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశంలో తెలంగాణ నిర్బంధ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ప్రొఫెసర్ హారగోపాల్‌తోపాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు ,సీనియర్ పాత్రికే యులు పాల్గొని తమ అభిప్రయాలను తెలియజేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రాధాన్యత పెరుగుతుందని, ఆదేస్థాయిలో మహిళా జర్నలిస్టులపై వారి స్వేచ్ఛ, స్వతంత్ర్యంపై విపరీతంగా ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత ఓ పద్ధతి ప్రకారం మహిళలపై ,ప్రజాస్వామ్యంపై ట్రోల్ చేస్తున్నారని సంధ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను మతవాదంతో తొక్కే ప్రయత్నం చేస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు.

**ఘనంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం**



చాదర్‌ఘాట్ రేణుక ఎల్లమ్మఅమ్మవారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త : గోల్నాక డివిజన్ చాదర్‌ఘాట్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు దూసరి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ అరెల్లి అంజ్య, అరెల్లి మురళి, సురేందర్, లింగమయ్య, పి.ప్రవీణ్‌కముఆర్ ఏ.గణేష్, ఏ.శివరాజు,గడ్డం నరేందర్ పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం ఖాయం

**ఎంపి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు భారతి బెన్ శియల్**

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి విజయం ఖాయమని ఎంపి,బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు భారతి బెన్ శియల్ అన్నారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాటేదన్ బిజెపి పార్టీ కారా ్యలయంలో జరిగిన మేరా బూత్ మేరా మజ్‌బూత్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఎల్ఇడి స్క్రీన్ మీద ఆమె బిజెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేరా బూత్ మేరా మజ్‌బూత్ ప్రతీ గ్రామం స్థాయి నుంచి బలోపేత ం చేస్తే భారీ మెజార్టీతో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలిపారు.భారత దేశం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించిందని,బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలియజేశారు.ఎంపి భారతి బెన్ శియల్‌ను శాలువ కప్పి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మల్లేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు అడికె జనార్ధన్,బిజెపి నాయకులు జోగిరవి,బుచ్చిరెడ్డి,ఏన్ను శ్రీనివాస్‌రెడ్డి,సురేష్ ముదిరాజ్,టి.చిన్న,శ్రీ కాంత్‌రెడ్డి,పాండుయాదవ్, వి.లక్ష్మి, శరణమ్మ,మాజర్,రఘునాధ్,రమేష్‌రెడ్డి, ఎన్.జగన్,కె.బాబు, నర్సి రెడ్డి, ప్రభుదాస్, నర్సింహ్మారెడ్డి,బి.రామకృష్ణ,రాములు,ఉత్తమ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి,బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు భారతి బెన్ శియల్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,బిజెపి నాయకులు

## వికలాంగుల ధర్నా



అల్వాల్, జూన్ 27 ప్రభాతవార్త: పెన్షన్ పెంచడంతో పాటుగా ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వికలాంగులు మంగళవారం అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మెడ్చెల్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ విచ్చేశారు. పెన్షన్ 6వేలుకు పెంచడం, డబుల్ బెడ్‌రూము ఇళ్ళు, వికలాంగుల బందు, లక్ష నుంచి ఐదు లక్షలు వరకు బ్యాంకు రుణం, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ తదితర డిమాండ్‌లకు సంబంధించి ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వరూప చారి, షబానా, మల్లేష్, కళావతి, శోభ పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా సమస్యలు పరిష్కారం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

అల్వాల్, జూన్ 27 ప్రభాతవార్త: సమస్యలు అన్నింటిని ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధి లోని కిష్టమ్మ ఎన్‌క్లేవ్‌లో కార్పొరేటర్ పర్యటించారు. మురుగు నీరు, వీది దీపాలు పోల్స్ ఇతర సమస్యలను కాలనీ వాసులు వివరించారు. మురికి నీరు ఖాళీ స్థలాలులోకి రావడాన్ని తక్షణం నిలువరించాలని శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులను కోరారు. విద్యుత్ పోల్స్ దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధించి శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పౌరులకు మౌలిక వసతులు కల్పించడం తన బాధ్యతని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రమేష్, డిఇ ప్రశాంతిలుతో పాటుగా కవిత, నాగేశ్వరరావు, చంద్రశేషర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణతోనే బిసిలకు రాజ్యాధికారం

**బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయాదవ్ తదితరులు

హైదరాబాద్, జూన్ 27,ప్రభాతవార్త: సామాజిక తెలంగాణతోనే బిసిలకు రాజ్యాధికారమని బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. ఈమేరకు మంగళవారం విద్యానగర్ లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని గంపెడాశతో సంబందవర్గాలు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడటం వల్లే రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల సమాధులపై పునాదులు నిర్మించుకుని రెండు దఫాలు అధికారం చేపట్టిన కెసిఆర్ బిసిల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పెటిక హేమంత్, సెలెటి వెంకటేష్, వెంకటప్ప, మహేష్, రఘు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజక వర్గ జేఏసీ కన్వీనర్‌గా బుదానిసదానందం



నియామకపు పత్రాన్ని అందజేస్తున్న నల్లారాధాకృష్ణ

తార్నాక, జూన్ 27 ప్రభాతవార్త: ఉప్పల్ నియోజక వర్గ జేఏసీ కన్వీనగర్‌గా నాచారం అన్నపూర్ణ కాలనీకి చెందిన బుదానిసదానందం నియమితులయ్యారు. ఈ మేరకు జేఏసీ పౌండర్ చైర్మన్ నల్లారాధాకృష్ణ నియామకపు పత్రాన్ని అందజేశారు. నాచారంలోని బిఎస్‌పి జాతీయ కార్యాలయంలో మంగళవారం ఉప్పల్ నియోజక వర్గంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా బుదాని సదానందంను కన్వీనగర్‌గా ఎన్నుకున్నారు. నియోజక వర్గ కో ఆర్డీనేటర్ కనుకుంట్ల విజయ్‌కుమార్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్లారాధా కృష్ణణ హాజరై మాట్లాడుతూ రాబోమే అసెంబ్లి ఎన్నికల నాటికి నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో పూర్తి స్థాకి కమిటీలను వేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నందికంటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కన్వీనర్ ఎర్రోల్ల సంజీవ, స్వాతి, సిద్దాంతం శ్యామల, మోహన్, బలిజ బాల్ రాజ్, దామెర సతీష్, కొల్లూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




## రెగ్యులరైజేషన్ చేయాలాలని చలో ఒయు విసి



ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

తార్నాక, జూన్ 27 ప్రభాతవార్త: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంగళవారం ఛలో ఓ.యూ విసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ.యూ పరిపాలన భవనం ముందు కాంట్రాక్ట్ అసి స్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యూలరైజ్ చేయాలని ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. తమను రెగ్యూలరైజ్ చేస్తామని హామి ఇచ్చిన సీఎం కేసీఆర్ హామినిలిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఓ.యూ పరిపాలన భవనంలో వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌ను కలిసి సమా వేశం అయ్యారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను దేశవ్యాప్తంగా వివిధ యూని వర్సి టీలల్లో రెగ్యూలర్ చేసిన ఉదంతాలను వీసీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ చైర్మన్ డా. ఎ.పరుశురాం, కన్వీనర్ ధర్మతేజ, కోకన్వీనర్ తాళ్లపల్లి వెంకటేశం, డా. రామ్మోహన్‌రావు, డా.విదిశ పాల్గొన్నారు.

## అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న



అడ్డగుట్ట తుకారాంగేట్ గోల్ బావి వద్ద డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట,జూన్ 27 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తుకారాంగేట్‌లోని గోల్ బావి వద్ద లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అభివృద్ధి పనులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడ్డగుట్ట ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెచ్చినట్లైతే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి డిజిఎం సరిత, ఏఈ నికీతా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వై.సత్తయ్య గౌడ్, పొన్నాల రాజు, వసంత, అంజయ్య, అమర్, నరి సింగ్,గౌస్, ప్రవీణ్,దేవయ్య, శివశంకర్,వడ్లూరి రవి, గోపి, అయోధ్య, ఎండి.ఇస్మయిల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త: దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలని అఖిలభారత వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లినాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎం.ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో అఖిలభారత వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల సారధి హెలెన్ కెల్లర్ 143వ జయంతి సభ జరిగింది.

# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి : చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ**

దుండిగల్, జూన్ 27 ప్రభాతవార్త : దుండిగల్ పురపాలకసంఘం సమావేశ మందిరంలో మంగళవారం చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాట ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా అసంపూర్తిగా ఉన్న మ్యానుహోల్స్ పనులు, స్ట్రీట్ లైట్స్, వాకింగ్ ట్రాక్స్, భూగర్బడ్రైనేజీ, అంతర్గత రహదారులు వేగంగా పూర్తి చేయాలన్నారు. వర్షాలతో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా టోల్-ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ట్రాఫిక్ సిఐకి తెలిపారు. రాబోయే బోనాల పండుగకు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాల వద్ద అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణరావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, క్రిష్ణయాదవ్, శంకర్‌నాయక్, గోపాల్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, సత్యనారాయణ, భరత్‌కుమార్, సాయియాదవ్, ఆనంద్, మేనేజర్ సునంద, ఆర్‌వో శ్రీహరిరాజు, ఏఈ ప్రవీణ్‌కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

**ఆదర్శవార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్న : వైస్‌చైర్మన్ పద్మారావు**

మాజీ ఎమ్మెల్యే, బిజేపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ 14వ వార్డులో అభివృద్ధి దూరంగా ఉందంటూ చేసిన వ్యాఖ్యలపై ఆ వార్డు కౌన్సిలర్, వైస్‌చైర్మన్ పద్మారావు స్పందించారు. అభివృద్ధి పనులపై ఆయన శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ వార్డు పరిధిలో నూతన భూగర్బడ్రైనేజీ, సీసీరోడ్లు, బిటిరోడ్లు, మంచినీటి పైపులైను, శ్మశానవాటిక నిర్మాణాలతో పాటు వీధిదీపాలు ఏర్పాటు చేశామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో సమస్యలపై పాదయాత్ర చేసి ఆయా కాలనీవాసుల స్వయంగా మాట్లాడి సమస్యలను త్వరితంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అబద్దాలు ఆడితే ప్రజలకు చేరువకామని, అభివృద్ధితోనే ప్రజల ఆశీర్వాదం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన శ్రీశైలంగౌడ్ ఇటువంటి తప్పుడు ప్రచారం చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

## భవన నిర్మాణ కంపెనీలు కార్మిక చట్టాలను అమలు చేయాలి

నిజాంపేట్,జూన్27 ప్రభాతవార్త: కన్‌స్ట్రక్షన్ కంపెనీలు కార్మిక చట్టాలను తప్పనిసరిగా అమలు చేయాలని సెంట్రల్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ శ్రీనివాస్ నాయుడు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెర్లిన్ కన్‌స్ట్రక్షన్, వాసవి కన్‌స్ట్రక్షన్, ఏపీఆర్ ప్రాజెక్ట్, ప్రణీత్ సోలిస్టైల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో మేడ్చల్ జిల్లా లేబర్‌అధికారులతో కలిసి శ్రీనివాస్ నాయుడు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలను సందర్శించారు. నిర్మాణ సమయంలో కార్మికుల భద్రత, వసతి, కంపెనీలు చెల్లించాల్సిన సెస్, ఇంటర్ స్టేట్ మైగ్రేషన్ సర్టిఫికెట్, లేబర్ పర్మిషన్ సర్టిఫికెట్స్, ఇతర నియమ నిబంధనలను పాటిస్తున్నారో లేదోనని పరిశీలించారు. నియమ నిబంధనలు పాటించని కంపెనీలకు నోటీలసు పంపాలని, గతంలో నోటీసులు అందినా వివరణ ఇవ్వని కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికైనా భవన నిర్మాణాదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కార్మిక చట్టాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ అధికారులు శ్రీనివాసరావు, సాయిరెడ్డి, ఆకుల సతీష్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి: కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జూన్ 27 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి మహదేవపురం, చెన్నకేశవనగర్, మల్లారెడ్డినగర్‌లలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్, అధికారులు విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ మండిపడ్డారు. బీజేపి కార్యాలయంలో మంగళవారం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ చెన్నకేశవనగర్, మహదేవపురం,మల్లారెడ్డి కాలనీలలోని సర్వే నెంబర్ 329/2 నుంచి 329/10 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇంటి నిర్మాణాలకు అనుమతి, ఎల్ఆర్ఎస్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పై సర్వే నెంబర్లను ప్రొహిబిషన్ లిస్టులో పెట్టారని, రెండు సార్లు గెలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద్ ఆయా సర్వే నెంబర్లలోని రెవెన్యూ సమస్యల ను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

## కంటోన్మెంట్‌లో టీడీపీకి పూర్వ వైభవం తీసుకోస్తాము: ముప్పిడి గోపాల్



సమావేశంలో ప్రసంగిస్తున్న ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, జూన్ 27 ప్రభాతవార్త: టీడీపీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర అధికారి ప్రతినిధి ముప్పిడి గోపాల్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం పార్టీకి కంచుకోట లాంటిదని, ఇక్కడి నుంచి సాయన్న 4సార్లు, సర్వే సత్యనారాయణ ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారని అన్నారు. పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యాకర్తల సమావేశం మూడవ వార్డు బాలంరాయిలోని ఆయన కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఏకగ్రీవంగా పార్టీ సమన్వయ కమిటీని ఎన్నుకున్నట్ల ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా ముప్పిడి గోపాల్, సభ్యులుగా నర్సింగ్‌రావు, గౌరిశంకర్, ఎస్‌కే బాబు, అశోక్, డీఆర్ శ్రీనివాస్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## కృష్ణస్వామి మూదిరాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**తెలంగాణ మూదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరి మూదిరాజ్**



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మూదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరి మూదిరాజ్

హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త: మాజీ మేయర్ కృష్ణస్వామి మూదిరాజ్ జయంతి వేడుకలను సెప్టెంబరు 7న ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ మూదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరి మూదిరాజ్ డిమాండ్ చేశారు. సంఘసంస్కర్త, రచయిత అయిన కృష్ణస్వామి గుర్తింపు ఇచ్చే విధంగా నిర్వహించాలని అంబర్‌పేటలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం ముఖ్యసలహాదారులు సి.శంకర్ మూదిరాజ్, తూర్పు రాంచందర్ మూదిరాజ్, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మూదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎం.సిదార్థ మూదిరాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చింతల నవీన్ మూదిరాజ్, ఉపాధ్యక్షుడు డి.అంజయ్యమూదిరాజ్, కోర్వి లక్ష్మణ్‌మూదిరాజ్, దానవేణి శ్రీనివాస్ మూదిరాజ్, ప్రధాన కార్యదర్శి వి.బాలరాజ్ మూదిరాజ్, సంయుక్త కార్యదర్శులు కె.అనంతయ్య మూదిరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుదర్శన్ మూదిరాజ్, గ్రేటర్ అధ్యక్షుడు గిరివేణి మహేష్ మూదిరాజ్, సంయుక్త కార్యదర్శి నర్సింహులు మూదిరాజ్, అంబర్‌పేట సంఘం నేతలు ఎం.అర్జున్ మూదిరాజ్, ఎ.ప్రవీణ్‌కుమార్ మూదిరాజ్, టి.మహేష్‌కుమార్ మూదిరాజ్, పి.బిక్షపతి మూదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణస్వామి కాంస్య విగ్రహాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా విద్యను ప్రోత్సహిస్తూ నగరంలో హిందీకన్య పాఠశాల, రెడ్డి మహిళా కళాశాల ఏర్పాటుకు కృషి చేశారని, నగర ప్రజలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపు ట్యాంక్‌బండ్‌పై కృష్ణస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

## నరేంద్రమోదీ పాలనలో విప్లవాత్మక మార్పులు

**బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతమ్‌రావు**



కేంద్రప్రభుత్వ పథకాలు వివరిస్తున్న గౌతమ్‌రావు తదితరులు

హైదరాబాద్, జూన్ 27,ప్రభాతవార్త: దేశంలో నరేంద్రమోదీ పాలన కాలంలో విప్లవాత్మక మార్పులు సంభవించాయని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతమ్‌రావు పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బర్కత్‌పురాలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రమోద్ మానియా గృహానికి వెళ్లి 9ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కోశాధికారి సూర్యప్రకాశ్‌సింగ్, అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్‌రాజ్, నాయకులు యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అఖీల భారతీయ గోసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవుకు ఆహారం తినిపిస్తున్న సినీ నటుడు సుమన్

# బక్రీద్ సందర్భంగా నగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్**



సాలార్‌జంగ్ మ్యూజియంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

చార్మినార్,జూన్ 27 ప్రభాతవార్త : బక్రీద్ సందర్భంగా హైదరాబాద్ నగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు.బక్రీద్ సందర్భంగా మంగళవారం సాయంత్రం సాలార్‌జంగ్ మ్యూజియంలో ముస్లిం మత ప్రముఖులు,పోలీస్, జిహెచ్ఎంసి,ట్రాఫిక్ శాఖలకు చెందిన అధికారులతో నిర్వహించిన సమావేశానికి పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు.శాంతితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, బక్రీద్‌ను పురస్కరించుకుని గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని,బక్రీద్ రోజున వ్యర్థాలను రహదారులలో వేయకుండ ప్లాస్టిక్ సంచులలో వేయాలని ఆయన తెలియజేశారు.జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ శైలజ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పారిశుధ్య పనులు కోసం అదనంగా టీమ్‌లను ఏర్పాటు చేశామని, రహదారులలో ఎటువంటి వ్యర్ధ పదార్ధాలు లేకుండ వెంటనే ఎత్తివేసి వాహనాలలో తరలిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఫ్తీ ఖలీల్ అహ్మద్,చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్,యాకుత్‌పుర ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి,అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్,ట్రాఫిక్ అడిషనల్ సిపి జి,సుధీర్ బాబు,సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ అడిషనల్ సిపి శ్రీనివాసులు,జాయింట్ సిపి గజారావు భూపాల్,జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ శైలజ,కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి,సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య,చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC

**కులి ఖుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్**
నాన్ SSR ఐటమ్‌లకు కొటేషన్ ఐటమ్ ప్రకటన
"హైదరాబాద్, చార్మినార్, లాడ్ బజార్ వద్ద ముఖ భాగ అభివృద్ధి" యొక్క పని నిమిత్తం రేట్స్ కొటేషన్‌లు కోరబడుతున్నవి. కోట్ చేయవలసిన ఐటమ్‌ల వివరాలు GHMC వెబ్‌సైట్ **"https://www.ghmc.gov.in"** లో అప్‌లోడ్ చేయబడినవి. దయచేసి వెబ్‌సైట్‌ను సంప్రదించకోరుతున్నాము. కొటేషన్‌లు 27.06.2023 నుండి 01.07.2023 వరకు స్వీకరించబడును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QQSUDA
DIPR.No.3680-PP/CL/Advt/1/2023-24, తేది: 27.06.2023



**IN THE COURT OF THE HON"BLE 1st ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-V ADDL. M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT :: UPPAL, AT : L.B. Nagar**

Between:
**GANGARAVAINA SRIKANTH & (02) others.** ...Plaintiffs
AND
**MANDAL REVENUE OFFICER & (02) others.** ...Defendants

To:
1) **Mandal Revenue Officer,** Uppal Mandal, Medchal-Malkajgiri (D), Telangana-39.
2) **Union Bank of India,** Survey of India Branch, Uppal, Hyderabad, Telangana-39
3) **All Concerned** ...Defendants

It is to Inform to The General Public that the above-named Plaintiffs have filed a Suit for Declaration, to declare the Plaintiffs, as the Legal heirs of the deceased Late. Smt. Gangaravaina Prameela. The same is standing posted on 27.07.2023, for appearance. If anybody is having any objection in the above Suit, may appear at 10.30 AM, before this Hon'ble Court, in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.

**SCHEDULE OF THE PROPERTY**

All the part and parcel of the **House Property** bearing H.No.3-4-63/19/76, on Plot No.76 Northern Part, in Survey No.74 & 75, admeasuring **110 Sq.yards,** with total built up area of **1400 Sft.** in R.C.C. (Ground floor 700 Sft & First floor 700 Sft), situated at Block No.04, Sri Ramanapuram, Ramanthpur Village, under G.H.M.C. Uppal Circle, Uppal (M), Medchal-Malkajgiri (D), Telangana-500049, and Bounded as follows: North: Plot No.73, South: Plot No.76 (Southern Part), East: 30 Feet Wide Road, West: Plot No.75.

//By the Order of the Hon'ble Court//
**Sd/- B. PRADEEP KUMAR**
**Advocate**
Office: 2-3-655/C/10/58, Amberpet, Hyderabad-500013, **Cell No.8790479437.**



**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, CUM VI Addl. M.M COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: L.B.NAGAR O.S.NO.397 OF 2023**

Between:
**Ramesh Singh** ...Plaintiff
AND
1) **The Tahsildar,** Medipally Mandal, Medchal- Malkajgiri District
2) **The Sub-Registrar,** Uppal, Medchal- Malkajgiri District,
3) **All concerned.** ...Defendants

**COURT NOTICE**

It is informed and notice that the above Original Suit has been filed by the Plaintiff to declare him as the legal heir of Late. Abhiman singh, entitled to succeed to the suit schedule property by this paper publication made against all concerned, if anyone have any objection/s, all of you appear before the Hon'ble Court on **03-08-2023 at 10:30 A.M.** to answer the claim in the above O.S either personal or through an Advocate, otherwise the matter will decided on merits and pass appropriate orders.

(BY ORDER OF THE HON'BLE COURT)
**Sd/- K. Dharam Singh**
**Advocate**
B1"B" block, Durga Enclave, R.K. Nagar, Attapur, Hyderabad-500048.
**Cell: 9030581001**
**priveattorney@gmail.com**



**PUBLIC NOTICE**

**Mr. G. Subba Rao** S/o. Gopala Krishna Murthy, Aged about 60 years, Occ: Business, R/o H.No.1-2-234/36, 23, SBH Colony, Domalguda, Hyderabad-500002 is hereby called upon by my client **"Paramardha Sadhan Sri Sadguru Bodhananda Swamy Ashrama Charitable Trust"** with Registration No. 191 of 1999 Regd. At Joint Sub Registrar-II, Hyderabad, represented by its life trustee N.V.R. Raju S/o N. Ravi Varma aged about 52 years, Occ: devotee, R/o H.No.8-452, Sita Ramapuram (Village) Jaggayyapet (Mandal) Krishna District, A.P-521175, that as a Chairman of above Trust from the last 24 years, you have never been attended in trust meetings and Ashram programes and any of the Ashram Trust activities, the Ashram devotees, and trust members are searching for your presence at the above given address and other places but it is unfortunate that they could not find out your whereabouts and they could not find out where you are located and the Ashram Trustees, and other devotes could not understand weather you are alive or not they have made all efforts to trace you out, they have already issued a legal notice to you through their Advocate the same is returned unclaimed, as a last trial we are issuing this publication, if you are alive and interested to participate in the above charitable trust activities, immediately come and contact at our Advocate office and establish your presence within 7 days of this publication or other wise you can be removed from the post of Trust Chairman. Hence this Public Notice.

**Sd/- G. SANJEEVA REDDY**
**Advocate**
H.No.1-5-1079, Maruthinagar, Kothapet, Hyderabad-500060,
**Phone: 9885852385, 9182416966**



**PUBLIC NOTICE**

General Public are hereby informed that I have lost my original Registered Partition deed bearing Document No 677 of 1357/1358 fasli dated 06/05/1358 fasli Bk-1, Pages 227 & 228 Vol-5 of Registrar of Hyderabad standing in the name of my father late G Madulesa Rao @ Madhweshwar Rao S/o. G Narayana Rao and my Paternal uncle Late G Tulasiram Rao S/o. G Narayana Rao which is in respect of Premises No 12-12-68, 12-12-68/1 and 12-12-68/2, situated at Seethaphalmandi Secunderabad while travelling on my Two wheeler Vespa (White color) bearing M V Registration No TS 08FH 7342 from my residence at Seethaphalmandi to my advocate office at Kachiguda on 24/06/2023. In this regard I have also lodged Complaint with SHO P S Osmania University Campus at Hyderabad. If anybody could locate the original Partition Deed document are requested to hand over the same to me at the below mentioned address, they will be suitably rewarded.

**Sd/- Sri. G SRINIVAS RAO**
**Advocate**
H.No.12-12-68, Seethaphalmandi Mandi, Secunderabad 500061, **Mobile No: 9885599548/ 9848066802**



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : R.R. DISTRICT : AT : L.B.NAGAR O.S.NO. 428 of 2023**

Between:
**Sula babu @ Sula Babu Rao and others** ...Plaintiffs
And
**The Tahsildar, Saroornagar Mandal and Others** ...Defendants

To
All Concerned

Please take notice that, the above suit is filed by the Plaintiffs to declare the Plaintiffs and Defendant No.2 by name Sula Raghavendra Swamy are the Legal Heirs of Late Sula Manemma and the said suit was posted to 25/07/2023 for appearance of the persons who are concerned to the above persons or Late Sula Manemma vide **O.S No.428 of 2023,** and those are directed to appear by personal or through their advocates **On.25/07/2023 at 10.30 A.M,** before the Hon'ble PRINCIPAL JUNIOR CIVIL JUDGE, R.R. District at L.B.Nagar, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)
**Sri. K. NAGA PRASAD,**
**Advocate & Associates**
O/o: Plot No.7 N/P, 11-11-189, Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad-500035.



**IN THE COURT OF THE HON'BLE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT : L.B.NAGAR O.S.NO. 440 of 2023**

Between:
**Maturi Venkata Vithal Jaya Lakshmi and others** ...Plaintiffs
And
**The Tahsildar, Saroornagar Mandal and Others** ...Defendants

To
All Concerned

Please take notice that, the above suit is filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heirs of Late VSVSVP Ram Kumar and the said suit was posted to 26/07/2023 for appearance of the persons who are concerned to the above persons or Late VSVSVP Ram Kumar vide **O.S No.440 of 2023,** and those are directed to appear by personal or through their advocates **On.26/07/2023 at 10.30 A.M,** before the Hon'ble Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R.District at L.B.Nagar, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)
**Sri. K. NAGA PRASAD,**
**Advocate & Associates**
O/o: Plot No.7 N/P, 11-11-189, Road No.2, Sowbhagyapuram Colony, Kothapet, Hyderabad-500035.

# సైదాబాద్‌లో హనుమాన్ దేవాలయం ప్రహరీ కూల్చివేత

## రెవిన్యూ అధికారుల తీరుపై భక్తుల ఆగ్రహం- ఉద్రిక్తత



దేవాలయం గేటు, ప్రహరీని కూల్చివేసిన దృశ్యం

**సైదాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న పురాతనమైన హనుమాన్ దేవాలయానికి చెందిన ప్రధాన గేటు, ప్రహరీగోడ, మఠం గదిని రెవిన్యూ, జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేయడం ఉద్రిక్తతకు దారితీసింది. వివరాలిలా ఉన్నాయి. దేవాదాయ శాఖకు, స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మంగళవారం తెల్లవారుఝామున జిహెచ్ఎంసి, రెవిన్యూ అధికారులు హనుమాన్ దేవాలయం గేటు, ప్రహరీగోడ, మఠం గదిని కూల్చివేయించారు. విషయం తెలుసుకున్న స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు నిరసనకు దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొ ంది. కూల్చివేతల గురించి



ఆర్డీఓపై డిసిపికి ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

ఆర్డీవోను ఫోన్‌లో సంప్రదించగా దురుసుగా సమాధానం చెప్పారని స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ తెలిపారు. దేవాలయం కార్యనిర్వాణాధికారి జయంతి మాట్లాడుతూ కూల్చివేతలగురించి తమకు ఎవరు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై తాను పై అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని తెలిపారు. దేవాలయ స్థలానికి సంబంధించిన కేసు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉండగా అధికారులు కూల్చివేతలకు పాల్పడడం కోర్టు ధిక్కారమేనని బిజెపి నాయకులు మండిపడ్డారు. కాగా ఆర్డీవో ఆదేశాల మేరకే కూల్చివేతలు చేపట్టినట్లు తెలుస్తుంది. బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలత, సహదేవ్ యాదవ్‌లు దేవాలయం వద్దకు చేరుకుని అధికారుల తీరును ఖండించారు. అనంతరం ఆర్డీవో వెంకటేశ్వర్లుపై సౌత్ ఈస్ట్ జోన్ డిసిపికి వారు ఫిర్యాదు చేశారు.

## వర్షాకాలంలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



డ్రైనేజీ సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూన్ 27 ప్రభాతవార్త :** రానున్న వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పగిలి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుందని కాలనీవాసులద్వారా సమాచారం అందుకున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి మంగళవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన అధికారులు సిబ్బందిచే డ్రైనేజీ పైప్ లైన్ బాగు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా పనులు చేపట్టి రానున్న వర్షాకాలంలో సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, ఎఇ చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు మూర్తి, పాండు, జగన్, శానిటేషన్ అధికారి అజీముద్దీన్, శ్రీకాంత్, రవీందర్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేటర్లు సమస్యలపై దృష్టి పెట్టాలి : డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** బిజెపి కార్పొరేటర్లు తమ పార్టీ కార్యక్రమాలు కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సైదాబాద్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సైదాబాద్ డివిజన్‌లో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదన్నారు. పార్కులు అభివృద్ధికి నోచుకోవడం లేదని, పారిశుధ్యం పూర్తిగా లోపించిందని, డివిజన్‌లో అనేక సమస్యలు తాండవిస్తున్నా కార్పొరేటర్ పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. 2019 తర్వాత డివిజన్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి తామే కృషి చేస్తామన్నారు.

## సిఎం మహారాష్ట్ర పర్యటనలో సబితారెడ్డి



తుల్జా భవానీ మాత దర్శనం చేసుకున్న సబితారెడ్డి, కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో జరుగుతున్న మహారాష్ట్ర పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం తుల్జాపూర్ ఆలయాన్ని సందర్శించారు. భవానీ అమ్మవారి భక్తురాలైన ఆమె, కుమారులు బిఆర్ఎస్ పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిలతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి వెంట ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు. వీరంతా సబితా ఇంద్రారెడ్డితో కలిసి తుల్జా భవానీ మాతను దర్శించుకున్నారు.

## విద్యార్థులకు విలువైన సమాచారం : రమేష్



ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు

**ఎల్.బి.నగర్, జూన్ 27 ప్రభాతవార్త :** పోటీ పరీక్షలలో విద్యార్థులు తమ సత్తాను చాటుకునేందుకు అవసరమైన సమాచారాన్ని తాము అందిస్తామని రామయ్య కోచింగ్‌సెంటర్ డైరెక్టర్లు సిరికొండ లక్ష్మీనారాయణ, ఫిజిక్స్ రమేష్ పేర్కొన్నారు. దిల్ సుఖ్ నగర్ లోని రామయ్య కోచింగ్ సెంటర్లో శాస్త్రా పబ్లికేషన్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విద్యార్థులను తీర్చిదిద్దడంలో భాగంగా నాణ్యమైన సమాచారాన్ని అందించడానికి శాస్త్రా పబ్లికేషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా తాము విలువైన సమాచారాన్ని సులువైన మార్గంలో చదివే విధంగా రూపొందించామన్నారు. పలు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచడానికి శాస్త్రా పబ్లికేషన్ విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందజేస్తుందని తెలిపారు.

## బక్రీద్ సందర్భంగా ఈద్గాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్యే బలాల



అక్బర్‌బాగ్ ఈద్గాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, జూన్ 27 ప్రభాతవార్త :** బక్రీద్ పండుగలను పురస్కరించుకుని అక్బర్‌బాగ్‌లోని ఉజాలేష ఈద్గాను వివిధ శాఖల అధికారులతో కలిసి మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం వచ్చేవారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణలో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పండుగను పురస్కరించుకుని పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతరం తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, అధికారులు వెంకన్న, బన్సీలాల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో బీబీఏ కోర్సుకు ప్రభుత్వ అనుమతి

**హయత్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి బీబీఏ కోర్సుకు ప్రభుత్వ అనుమతి లభించిందని ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ తెలిపారు. మూడు సంవత్సరాల కోర్సులో 60 మంది విద్యార్థులకు అనుమతి ఉందన్నారు. బహులజాతి సంస్థలు, విదేశీ కార్పొరేట్ సంస్థలు, విదేశాలలో ఎంబీఏ చేయడానికి, ఉద్యోగ అవకాశాల కోసం ఈ కోర్సు చేయడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు ఇతర సాధారణ డిగ్రీలతో సమాన అవకాశాలు ఉంటాయని ఆమె వివరించారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సేవా కార్యక్రమాలద్వారానే తగిన గుర్తింపు వస్తుంది : ప్రొఫెసర్ జ్యోత్స్న



పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

**వనస్థలిపురం, జూన్ 27 ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాల ద్వారానే తగిన గుర్తింపు వస్తుందని తెలంగాణ టిడిపి అధికారి ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టిడిపి అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీలోని ఇండోర్ స్టేడియం సమీపంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, కంపాస్ బాక్స్‌ల పంపిణీ కార్యక్రమానికి జ్యోత్స్న ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయ్‌నేత గత 18 సంవత్సరాలుగా పేదలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. సుమారు 100 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడిపి బిసి సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌కుమార్, తెలంగాణ మహిళాధ్యక్షురాలు షకీలారెడ్డి, కృష్ణవేణిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, మోహన్‌రావు, కృష్ణమూర్తి, శ్రీధర్, ఆంజనేయులు, భాగ్యలక్ష్మి, యూత్ సభ్యులు రాజు, డేవిడ్, రిషికేష్, రవినేత, వంశీ, శివ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయాలి



జలమండలి జీఎంకు సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** డ్రైనేజీ పనుల వల్ల రోడ్లు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని వర్షాకాలం నేపథ్యంలో మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బంజాకాలనీవాసులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి జలమండలి జీఎం వినోద్‌కు మంగళవారం విన్నవించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా కాలనీలో నిర్మించిన డ్రైనేజీ ట్రంక్‌లైన్ వల్ల రోడ్లన్నీ ఛిద్రమై 10 నెలలుగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చిన్న వర్షాలకే రోడ్లన్నీ చిత్తడిగా మారి కాలు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. వెంటనే రోడ్లకు మరమ్మతులు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, శ్రీను, జంజ్యానాయక్, రఘుపతినాయక్, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అవినీతి లీలలు - సెటిల్‌మెంట్లే ముఖ్యం

## భవనాలు కూలుతున్న పట్టని వైనం - చిన్న రోడ్లు - భారీ భవనాలు

## అవినీతి అధికారులపై కుప్పలు తిప్పలుగా ఫిర్యాదులు

**ఎల్.బి.నగర్, జూన్ 27 ప్రభాతవార్త :** టౌన్ ప్లానింగ్ విభాగంలో సెటిల్మెంట్లే ముఖ్యం. అధికారులపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా వాటిని పక్కన పెట్టి టౌన్ ప్లానింగ్ అధికారులు తమ చేతివాటాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తూనే ఉన్నారు. చిన్న చిన్న సందుల్లో కూడా భారీ అక్రమ భవనాలు వెలుస్తున్నాయంటే అందుకు అధికారుల అండదండలే కారణమని ఆరోపణలు వస్తున్నాయి. అవినీతి అధికారుల గురించి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాథుడే లేడని పలువురు ఫిర్యాదుదారులు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల జరుగుతున్న అనేక ప్రమాదాలు అవినీతి అధికారుల చేతివాటమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. సరూర్ నగర్ సర్కిల్ పరిధి గడ్డి అన్నారం చైతన్యపురి డివిజన్లో అక్రమ నిర్మాణాల జోరు యదేచ్ఛగా కొనసాగుతోంది. ఏసీపీ, టీపీఎస్, న్యాక్ ఇంజనీర్లు, చైర్మన్లు నిర్మాణదారులవద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నగల్లీలోకూడా అక్రమనిర్మాణాలు యథేశ్చగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణపై ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సరూర్‌నగర్‌సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్‌అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపాట్ల పలువురు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ నిబంధనలను అతిక్రమించి అక్రమ నిర్మాణాలు జరగడం టౌన్ ప్లానింగ్ అధికారులపట్ల వరంగా మారింది. అక్రమనిర్మాణాలకు సంబంధించి స్థానికులు ఎవరైనా ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకే లాభం చేకూరుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు స్పందించడం లేదని పలువురు ఫిర్యాదుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని గడ్డిఅన్నారం, చైతన్యపురి డివిజన్ పరిధిలో అక్రమ భవన నిర్మా ణాల పరంపర యదేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా గడ్డిఅన్నారం డివిజన్‌పరిధిలో చిన్నపాటి వర్షాలకు కాలనీలు ముంపునకు గురవుతున్నాయంటే అందుకు అక్రమ నిర్మాణాలే కారణమని స్థానికులు అంటున్నారు. గత 2సంవత్సరాల క్రితం గడ్డి అన్నారం డివిజన్‌లోని అనేక కాలనీలు ముంపునకు గురయ్యాయి. చిన్నపాటి గల్లిలలో కూడా పెద్ద భవనాలు నిర్మించడం వల్లే వర్షం కారణంగా వస్తున్న వరద నీరు కాలనీలలో చేరి అనేక కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. నిర్మాణదారులను నిబంధనల పేరిట అనేక రకాల ఇబ్బందులకు గురి చేసే టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఇవన్నీ కనిపించడం లేదా అని స్థానిక కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. కనీసం 15 ఫీట్ల రోడ్డు కూడా లేని ప్రాంతంలో ఏకంగా ఐదు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారంటే అందుకు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏమేరా నిర్మాణదారులకు సహకరిస్తున్నారో బట్టబయలవుతుంది. కనీసం ఒక కారు వెళ్లడానికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నగల్లీలో కూడా ఐదంతస్తుల భవన నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానిం గ్ అధికారులు ఏం చేస్తున్నారని స్థానిక కాలనీవాసులు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎవరైనా 100, 150 గజాలలో నిర్మాణాలు జరిపితే మాత్రం టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిబంధనల పేరిట నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నా యి. అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించాల్సిన అధికారులే అక్రమార్జనకు పాల్పడుతూ కాలనీల ముంపునకు కారకులవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు చేస్తున్న ఫిర్యాదులపై స్పందించకపోగా అక్రమ నిర్మాణ దారులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు కొమ్ముకాస్తూ పలురకాల సూచనలు కూడా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. చేతివాటానికి అలవాటుపడ్డ టౌన్‌ప్లానింగ్ అధికారులు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుతో కాలనీలు ముంపుకు గురికావడంతో పాటు అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. గత రెండు మూడు నెలలుగా సికింద్రాబాద్, ఆబిడ్స్, బేగంపేటలో భవనాలు అగ్నికి ఆహుతి అయిన ఘటనలు నిత్యం చోటు చేసుకున్నప్పటికీ టౌన్ ప్లా నింగ్ అధికారులు మాత్రం పాటలు నేర్చుకోకపోవడం గమనార్హం. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఉన్నతాధికారులతో సహా అందరూ హడావిడి చేసి వెళ్తున్నారే తప్ప అక్రమ నిర్మాణాలు జరిగే సమయంలో అడ్డుకట్ట వేయడంలో ఎందుకు ముందడుగు వేయడం లేదని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాకంవల్ల జిహెచ్ఎంసి వందల కోట్ల ఆదాయానికి గండిపడుతోం ది. ఇంత జరుగుతున్నా ఏమిటి ఈ మౌనం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించకపోతే భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని కాలనీవాసులు అంటున్నారు.



పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాల దృశ్యం

## ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు, అధికారుల నిర్లక్ష్యం: దేప



మైనార్టీల సమస్యలు తెలుసుకుంటున్న దేప భాస్కర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర గ్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో మంగళవారం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పార్టీ నాయకులతో కలిసి వివిధ వార్డుల్లో పాదయాత్రలు చేస్తూ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో సమస్యలు దారుణంగా ఉన్నాయనీ ముఖ్యంగా డ్రైనేజీ, అధ్వాన్న రోడ్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా కలుషిత నీటి సమస్యలు, వీధి దీపాల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ఆయన అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అధికారులు సైతం సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లెంకి ధనరాజ్‌గౌడ్, పున్న గణేష్, యూసుఫ్ ఖాద్రి, మన్న రవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఏ కాలనీలో చూసినా సమస్యలే : అందెల శ్రీరాములు



గడప గడపకు బిజెపిలో అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏ కాలనీ చూసిన సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. జన సంపర్క్ అభియాన్-గడప గడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పాదయాత్రలు చేస్తూ ప్రజలను కలిసి స్థానిక సమస్యలను పరిశీలించారు. అదే విధంగా ప్రజలనుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని ఏ కాలనీలో చూసిన రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి సమస్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం డ్రైనేజీ ఔట్‌లెట్‌లు, నాలాలను ఏర్పాటు చేయకపోవడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయడమే గడప గడపకు బిజెపి కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనితారాణి ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, రామిడి మాధురీవీరకర్ణారెడ్డి, జెనిగె పద్మా అయిలయ్యయాదవ్, తోట శ్రీధర్‌రెడ్డి, నీలారవినాయక్ , పార్టీ నాయకులు సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, తరె మల్లేష్ యాదవ్, నడికుడ యాదగిరి, భీమిడి చంద్రపాల్‌రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, భాస్కర్, రామిడి శూరకర్ణారెడ్డి, మమతాఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును నిర్భందిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు : కార్పొరేటర్ నర్సింహారెడ్డి



కాలనీవాసులతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న కొప్పు నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** ఆయా కాలనీలకు అనుసంధానంగా ఉన్న రోడ్లను కాలనీవాసులు ఇష్టానుసారంగా నిర్బందం చేయడం సరికాదని జీహెచ్ఎంసీ డిప్యూటీఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డికాలనీ ఫేజ్-2లో కాలనీవాసులు రోడ్డును మూసివేశారన్న ఫిర్యాదు మేరకు ఆయన మంగళవారం దానిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఏడాది భారీ వర్షాలకు ఎల్లారెడ్డికాలనీ ఫేజ్-2, శ్రీరామ్‌నగర్, కెవిఎన్‌రెడ్డి కాలనీకి అనుసంధానంగా ఉన్న రోడ్డులో నీరు నిలవడంతో తానే స్వయంగా జీహెచ్ఎంసీ అధికారులకు తెలియజేసీ పైపులు వేయించినట్లు వివరించారు. కొంతమంది స్వంత ప్రయోజనాలకోసం రోడ్డును నిర్బందించడంతో తాను దానిని పునరుద్ధరించి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చానని తెలిపారు. మరోసారి రోడ్డును నిర్బందించడం చేస్తే ఊరుకునేదిలేదని, అధికారులకు ఫిర్యాదు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. ఆయా కాలనీల ప్రజలు కలిసిమెలిసి ఉండాలని వివాదాలకు దారితీసే పనులు చేసుకోరాదని సూచించారు. కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు శ్రీనివాస్, ప్రమోద్, ప్రశాంత్, జానయ్య, రవి, రజాక్, కృష్ణారెడ్డి, రమేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

## జూలై 31తేదీ లోపు అడ్మిషన్లు పొందాలి

**హయత్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ(బిఏ, బీకాం, బీఎస్సీ)కోర్సులలో చేరడానికి జులై 31 వరకు గడువు కలదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జోత్స్నప్రభ, అభ్యాసకుల సహాయ కేంద్రం కో-ఆర్డినేటర్ శంకర్ తెలిపారు. ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను www.braouonline.inలో పొందిపరిచినట్లు వివరించారు. ఇంటర్మీడియెట్, నేషన్ ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ పూర్తిచేసిన వారు పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులలో 2023వరకు పాసైన విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందవచ్చని, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.

## గీతాంజలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షల శిబిరం



శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 27 ప్రభాతవార్త:** జిల్లెలగూడ గీతాంజలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేర్ ఫౌండేషన్ సహకారంతో మంగళవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 16వ డివిజన్ శ్రీ సాయికృపానగర్ కమ్యూనిటీ హాల్‌లో 25 నుండి 55సంవత్సరాల వయస్సు గల వారికి ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ జూలూరి రఘు, గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి తదితరులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రంరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దాల లార్స్ బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, సురసాని సుధాకర్‌రెడ్డి, సాదు వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.



సీఎం కేసిఆర్ మహారాష్ట్ర సోలాపూర్ టూర్ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు షోలాపూర్‌లోని శ్రీ రుక్మిణిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, నక్క ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, మల్కాజిగిరి)